

యూత్ భవన్ వద్ద మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- పార్టీలో చేరిన న్యూశాయంపేట మున్నూరు కాపులు
- మద్దతు తెలిపిన పద్మశాలీలు
- ఆహ్వానించిన చీఫ్‌విప్

హనుమకొండ, నవంబర్ 9 : బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పశ్చిమ అభ్యర్థి, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. న్యూశాయంపేటకు చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు డివిజన్ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరగా గురువారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్లుగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్ పార్టీనే మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. పార్టీ లో కష్టపడ్డ వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఒక్కో కార్యకర్త ఒక్కో వినయ్ భాస్కర్‌లాగా ప్రచారం చేసి, భారీ మెజార్టీని అందించేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వేల్పుల రమేశ్, కస్తూరి, శ్రావణ్, నవీన్, రవి, సురేందర్, శ్రీను, వంశీతో పాటు మరో 50 మంది ఉన్నారు.

**పద్మశాలీల సంపూర్ణ మద్దతు**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు న్యూశాయంపేట పద్మశాలీలు తమ సం పూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మా నం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పద్మశాలి సంఘం సభ్యులు మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. కాగా, తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు పద్మశాలి సంఘం సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు దాస్యం వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తమవంతుగా కృషి చేసి, భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ పద్మశాలీల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసేలా అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఈగ మల్లేశం, కార్పొరేటర్ మామిళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, డివిజన్ ప్రెసిడెంట్ వెంకన్న, జానకీ రాములు, వేణుగోపాల్, గుండు సదానందం, శ్రీధర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి గెలిపించాలి

### 5వ డివిజన్‌లో వినయ్‌భాస్కర్ ప్రచారం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 9 : అభివృద్ధిని చూసి, కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి 5వ డివిజన్ యూత్‌భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూమార్‌పల్లి అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు తిరుగుతున్నాయని, వారిని ఇక్కడ అడుగు పెట్టకుండా చేయాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. 5వ డివిజన్‌కు బీఆర్‌ఎస్ కార్పొరేటర్ లేకున్నా రూ.9.43కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. సంక్షేమ పథకాలతో కలిపి మొత్తం రూ.27.16కోట్లు కేటాయించినట్లు తెలిపారు. డివిజన్ ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, కపిలవాయి రాంబాబు, పుప్పాల ప్రభాకర్, డివిజన్ అధ్యక్షుడు పున్నంచందర్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజేందర్, దాసరివాడ సమ్మయ్య, శ్రీరాం కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



వినయ్‌భాస్కర్‌ను సన్మానిస్తున్న బ్యూటీపార్లర్ల నిర్వాహకులు

## వినయ్‌భాస్కర్‌కు ట్రైసిటీ బ్యూటీపార్లర్ల మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 9 : కారు గుర్తుకే ఓటు వేస్తామంటూ స్వచ్ఛందంగా పలు అసోసియేషన్లు ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా బీఆర్‌ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు ట్రైసిటీ బ్యూటీ పార్లర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది గురువారం 6వ డివిజన్ నయీంనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మద్దతు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని పిలుపుచ్చారు. కాగా, తనకు మద్దతు ప్రకటించిన బ్యూటీ పార్లర్ అసోసియేషన్ వారికి చీఫ్‌విప్ కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులకు బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కార్పొరేటర్ చెన్నం మధు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో సుచిత్ ప్రతిభ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 9 : ఇటీవల జరిగిన 7వ తెలంగాణ యూసీమాస్(అబాకస్) స్టేట్ లెవెల్ పోటీలో కేంద్రీయ విద్యాలయానికి చెందిన 4వ తరగతి విద్యార్థి పొనకంటి సుచిత్ ప్రతిభ చూపారు. పోటీలో రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా సుచిత్‌ను ట్యూషన్ టీచర్ ధనుంజయ్, తల్లిదండ్రులు సతీశ్–సంధ్య అభినందించారు.



షీల్డ్ అందుకుంటున్న సుచిత్

## జిల్లా జడ్జిల బదిలీలు

వరంగల్ లీగల్, నవంబర్ 9 : వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అదనపు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మంద వెంకటేశ్వర్‌రావును హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు 26వ అదనపు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. హనుమకొండ ఫ్యామిలీ కోర్టు జడ్జి అపర్ణాదేవిని హనుమకొండ మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేయగా ఇప్పటివరకు హనుమకొండ మొదటి అదనపు జిల్లా జడ్జిగా కొనసాగుతున్న పీ జయలక్ష్మిని రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. ఫ్యామిలీ కోర్టు జడ్జిగా బీ శ్రీదేవిని నియమించారు. హనుమకొండ అదనపు అసిస్టెంట్ సెషన్స్ సీహెచ్ నరసింహమూర్తిని హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు 27వ అదనపు న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగోన్నతి ద్వారా బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులు మంద వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు.

## అభివృద్ధికి నిదర్శనం భద్రకాళీ బండ్

### చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

న్యూశాయంపేట : బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి భద్రకాళీ బండ్ నిదర్శనమని చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రకాళీ బండ్ వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నాడు, నేడు పరిస్థితులు వివరించి, నియోజకవర్గంలో ఎటు చూసినా అభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమం కనిపిస్తుందన్నారు. నగర సుందరీకరణతో పాటు ఆరోగ్య తెలంగాణ కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, జోరిక రమేశ్, డివిజన్ ప్రెసిడెంట్ ఆలకుంట్ల వెంకన్న, ఆదే ఉమేశ్, వెంకటేశ్వర్లు, సృజన్, నిఖిల్, దిలీప్ పాల్గొన్నారు.

## దాస్యం వినయ్‌భాస్కర్ గెలవడం ఖాయం

- కార్పొరేటర్ సంకు నర్సింగరావు
- ఇంటింటా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


కాజీపేట, నవంబర్ 9 : ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో స్థానిక పార్టీ అధ్యక్షుడు దువ్వ కనకరాజు అధ్యక్షతన ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాపూజీనగర్, ఇంపీరియల్ కాలనీ, మెయిన్ రోడ్డు, బూడిదగడ్డ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్‌తో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాజీపేటలో తొమ్మిదిన్నర ఏళ్లలో ఎవరూ ఊహించని అభివృద్ధి, సంక్షేమ పథకాలను వినయన్న అందించారన్నారు. ఆయన గెలిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ల ఇన్‌చార్జిలు శిరుమల్ల దశరథం, గబ్బెట శ్రీనివాస్, మర్యాల కృష్ణ, ఎండీ అఫ్జల్, నయీం జుబేర్, ఎనగందుల మాలతి, నాయిని విజయ, పప్పుల గోవర్ధన్, నగేశ్, భద్రయ్య, కాంపెల్లి లక్ష్మణ్, శ్రీకాంత్, సునంద్, దయాకర్, గాజుల విజయ్, రాబర్ట్, దుప్పటి మధు, మైలారం శంకర్, మంద రాజ్‌కుమార్, పోతుల సాంబయ్య, రాంచందర్, బొట్టు రాజు, టింకు, మాల్లారెడ్డి, చోటు పాల్గొన్నారు.

**పెద్దమ్మగడ్డలో..**

హనుమకొండ సిటీ : దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 4వ డివిజన్‌లోని పెద్దమ్మగడ్డలో గురువారం డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2014 నుంచి ఇప్పటి వరకు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేని వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుంటే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి వీ రవీందర్, నాయకులు పేర్ల మనోహర్, దరిగె నిరంజన్, జయరాజు, బీఆర్‌ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, మహిళా నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కాజీపేట : బాపూజీనగర్‌లో కర పత్రాలను అందజేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



హనుమకొండ సిటీ : పెద్దమ్మగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న 4వ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు

## వేయిస్తంభాల గుడిలో కేంద్రమంత్రి పూజలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 9 : చారిత్రిక వేయిస్తంభాల గుడిని కేంద్ర అటవీశాఖ మంత్రి అశ్విన్‌కుమార్ చౌబే గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం నాట్యమంటపంలో తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. వారికి ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు దేవాలయ విశిష్టతను వివరించారు.

## ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ కేయూ జట్టు కోచ్‌గా కిషన్



హనుమకొండ చౌరస్తా, నవంబర్ 9 : దక్షిణ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పురుషుల టోర్నమెంట్‌లో కేయూ జట్టుకు కోచ్‌గా పల్లపు కిషన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌ను 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజితావెంకటేశ్వర్లు, భీమారం అధ్యక్షుడు రాయకంటి సురేశ్, డివిజన్ అధ్యక్షుడు అతికం రవీందర్, నేతాజీ యూత్ అధ్యక్షుడు గడ్డం రమేశ్, ఉపాధ్యక్షులు కొండపలకల దేవరాజు, రాయకంటి సుభాష్ అభినందించారు.